నేటి దినపత్రిక
# సూర్య
18వ
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
సోమవారం,6 జనవరి 2025 8 పేజీలు


## ఆదర్శ ప్రాయులు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి

– కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ ,మంత్రి నిమ్మల రామానాయుడు





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీ అద్దేపల్లి సత్యనారాయణమూర్తి సత్రం నందు ఘనంగా మాజీ ఎమ్మెల్యే అద్దేపల్లి సత్య నారాయణ మూర్తి 125వ జయంతోత్సవాలను సంవత్సరం నుండి ప్రతినెల క్రమం తప్పకుండా జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మలరామానాయుడు ఈ ఉత్సవాలను పలు విద్యాసంస్థల్లో నిర్వహించారు, సంవత్సరం పూర్తయిన సందర్భంగా వేడుకలను మెయిన్‌రోడ్ అద్దేపల్లి సత్రం ప్రాంగణము నందునిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర ఉక్కు సహాయ మంత్రి - తరువాయి 2లో..

## నిర్వాసితులకు పరిహార పంపిణీలో

# అవినీతికి తావులేదు

### – పోలవరం పూర్తికి సిఎం చంద్రబాబు నిరంతర కృషి : మంత్రి నిమ్మల



**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు వెయ్యికోట్ల పరిహార సొమ్ము పంపిణీలో ఎటువంటి అవినీతి, దళారీ వ్యవస్థకు తావు ఉండ కూడదనే ఉద్దేశంతోనేముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా బ్యాంకుల్లో జమ చేసేలా నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంను కరువు రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎంత ముఖ్యమో దీనికోసం భూములు, స్థలాలు,ఇళ్లు త్యాగం చేసిన నిర్వాసితులను ఆదుకుని సాయం చేయడం కూడా మాప్రభుత్వానికి అంతే ముఖ్యమన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నిర్వాసితులకు సంక్రాంతి కానుకగా వెయ్యికోట్లు పరిహార సొమ్మును పంపిణీ చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. జగన్ హయాంలో నిర్వాసితులకు పైసా విదల్చ లేదన్నారు. 2014-19 అప్పటి మాప్రభుత్వ హయాంలో నిర్వాసితులకు రూ.800 కోట్లు పంపిణీ చేయడంతో పాటు కొన్ని పునరావాస కాలనీలు నిర్మించామన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం 72శాతం పూర్తికావడంతో పాటు డయాఫ్రం వాల్ నిర్మాణముపూర్తయింది. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ పోలవరం ప్రాజెక్టును విధ్వంసానికి గురిచేశాడు.డయాఫ్రమ్ వాల్ పూర్తిగా ధ్వంసం కావడంతో పాటు - తరువాయి 2లో..



## నిర్వాసితులకు పాత ప్యాకేజి పరిహారంగా ఇవ్వడంపై

# సిపిఎం తీవ్ర అభ్యంతరం

**ఏలూరు,మేజర్‌న్యూస్:** పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు పాత ప్యాకేజీ ప్రభుత్వం చెల్లించడంపై సిపిఎం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి తెలిపారు. ఆదివారం స్థానిక పవరుపేటలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులసమావేశం ఆపార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.లింగరాజు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రవి మాట్లాడుతూ పోలవరం ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ఎప్పుడో నిర్ణయించిన పాత రేట్లను కొన్ని ప్రాంతాల్లో నిర్వాసితులకు ప్రభుత్వం ఇస్తోందని,నిర్వాసితులఅభిప్రాయం తీసుకోకుండా, వారి ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా బ్యాంకుల్లో ఆ మొత్తాన్ని జమచేస్తోందని తెలిపారు. ఈ విధంగా ప్రభుత్వ వ్యవహరించడం పట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.2015లో అప్పటి - తరువాయి 2లో..

## హైందవ శంఖారావానికి భారీగా తరలిన హిందువులు




– ఏలూరులో బైక్ ర్యాలీని ప్రారంభించిన గారపాటి చౌదరి
– పాల్గొన్న ప్రముఖ గేయ రచయిత అనంత శ్రీరామ్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** హిందూ దేవాలయాల స్వయంప్రతిపత్తి కోరుతూ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో కేసరపల్లిలో ఆదివారం నిర్వహించిన హైందవ శంఖారావం బహిరంగ సభకు ఏలూరు నుండి పెద్ద సంఖ్యలో బైక్ ర్యాలీగా తరలి వెళ్లారు. ఏలూరులోని ధర్మభేరి వద్ద బైక్ ర్యాలీని తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి, ముండూరు ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ శ్రీకృష్ణచరణానంద భారతి స్వామీ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ప్రారంభమైన బైక్ ర్యాలీ బైపాస్ రోడ్డు వట్లూరు మీదుగా కేసరిపల్లి వరకు సాగింది. బైక్ ర్యాలీలో ప్రముఖ సినీ గేయ రచయిత అనంత శ్రీరామ్, ప్రాంత కార్యకారిణి సభ్యులు ఓలేటి సత్యనారాయణ,బిజెపి దెందులూరు నియోజకవర్గ కన్వీనర్ చైతన్య ,ఏలూరు గ్రామీణ ఖండ కార్యవాహ్ మేడిచర్ల కృష్ణ, పెద్ద సంఖ్యలో విహెచ్పి కార్యకర్తలు పాల్గొన్నారు.ఈసందర్భంగా శ్రీ కృష్ణచరణానంద భారతి స్వామీ మాట్లాడుతూ హిందువులంతా ఏకమై ఐకమత్యం చాటువలసినసమయంఆసన్నమైందని, హిందూ దేవాలయల పరిరక్షణే ధ్యేయంగా నిర్వహిస్తున్న హైందవ - తరువాయి 2లో..

## నేడు మంత్రి నారా లోకేష్

# ఉండి,కాళ్ల,భీమవరం మండలాల్లో పర్యటన

**అమరావతి/భీమవరం,మేజర్‌న్యూస్:** ఈనెల 6వ తేదీ సోమవారం ఉదయం రాష్ట్ర విద్య,ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేష్ పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటనించనున్నారు.ఉ.7.30లకు తాడేపల్లి లోని ఉండవల్లి నివాసం నుంచి మంత్రి నారాలోకేష్ బయలుదేరను న్నారు. 10గం.లకురోడ్డు మార్గం ద్వారా ఉండి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణానికి చేరుకుంటారు. 10 గం.ల నుండి 10.45 నిల వరకు పూర్తిగా పునర్ నిర్మించిన 108 ఏళ్ల హైస్కూల్ భవనం ప్రారంభిస్తారు. 10.45 నుండి 11గం.ల వరకు ఉండి నుంచి రోడ్డు మార్గంలో కాళ్ల మండలం పెద అమిరం గ్రామానికి చేరుకుంటారు. 11గం. నుండి 11.40నిల వరకు దివంగత రతన్ టాటా విగ్రహం ఆవిష్కరణ చేస్తారు. 11.40 నుండి 11.45 నిల.వరకు పెద అమిరం గ్రామం నుంచి భీమవరం మండలంచిన అమిరం గ్రామంలోని ఎస్ఆర్ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు. 11.45 నుండి 12.30 నిలకు సమావేశానికి హాజరవుతారు. మధ్యాహ్నం 12.30 ని నుండి 12.40 - తరువాయి 2లో..



# ముందే వచ్చిన సంక్రాంతి

### – సాంప్రదాయబద్ధంగా కాపు సంక్రాంతి సంబరం




**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** తెలగ, కాపు సంక్రాంతి సంబరం ఆదివారం సాంప్రదాయ బద్ధముగా సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా నిర్వహించారు. నియోజకవర్గ కాపు సంఘం - తరువాయి 2లో..



## వైభవంగా పుంతలో ముసలమ్మ తల్లి రథోత్సవం



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లి గూడెంపట్టణం సీతారాం పేట కొబ్బరి తోటలోని పుంతలో ముసలమ్మ తల్లి అమ్మవారి రథోత్సవంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్డిరఘురాంనాయుడు పాల్గొన్నారు . ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎన్నో సంవత్సరాలుగా ఎంతో వైభవంగా కమిటీసభ్యులు ఈరథోత్సవంచేయడం అభినందనీయ మన్నారు. ఆఅమ్మవారి దీవెనలు ఎల్లప్పుడూ నియోజకవర్గ ప్రజలకు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, ఎంపీపీ శేషులత, వైసీపీ నాయకులు రాజాత్రినాథ్, - తరువాయి 2లో..

# అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు





ఏలూరు,మేజర్‌న్యూస్: జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై, ఆదివారం మహిళా అభయ రక్షక దళం గస్తీ నిర్వహించారు. రైల్వే స్టేషన్ బస్ స్టాండ్ పబ్లిక్ ప్రదేశాలలో మహిళల బాలికల పట్ల ఆకతాయి వేధింపుల నివారణ ప్రజలకు అత్యవసర సమయాలలో తక్షణ సహాయం కోసం డయల్ 112 ఉపయోగించవచ్చని వివరించారు. సైబర్ నేరాలకు గురైతే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. సెంట్రల్ సైబర్ సెల్ ద్వారా సమస్య పరిష్కారం పొందవచ్చని తెలిపారు. చుట్టుపక్కల అసాంఘిక కార్యకలాపాల సమాచారం 95550351100 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపవచ్చు.సమాచారదారుల గోప్యతను కాపాడతామని హామీ ఇచ్చారు. అసాంఘిక కార్యకలాపాల నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియ చేశారు. అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రజల సహకారం కీలకమని తెలిపారు.సమాజ శ్రేయస్సుకు అందరూ బాధ్యతతో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలలో నమ్మకం పెంచి, సురక్షిత సమాజ నిర్మాణంలో మహిళా అభయ రక్షక దళం తమ బాధ్యతను నిర్వర్తించింది.

# ముందే వచ్చిన సంక్రాంతి

మొదటిపేజి తరువాయి

ఆధ్వర్యంలో జరిగినఈ కార్యక్రమానికి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి యతి రాజా రామ్మోహననాయుడులు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు.సంక్రాంతి పండుగ ముందే వచ్చిందా అన్నట్లుగా ఈ సంబరం జరిగింది.గంగిరెద్దులు, హరిదాసులు, ముగ్గుల పోటీలు, పిల్లలకు వివిధ రకాల ఆటలు ఇలా పండుగ వాతావరణం ఏర్పడింది. సీతారాంపురంలోని కొండవీటివారితోటలో ఈ కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గంలోని కాపులంతా కుటుంబ సమేతంగా హాజరై వేడుక చేసుకున్నారు. ముఖ్య అతిథులుగా హాజరైన కొత్తపల్లి సుబ్బారాయుడు, కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు లు మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు ఉట్టిపడేలా ఏర్పాట్లు చేసిన నిర్వాహకులను అభినందించారు. సంఘీభావంతో సమైక్యంగా ఉండటంతో అనేక సమస్యలు పరిష్కరించుకోవచ్చని వారన్నారు. మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్, కాపు సంఘం నియోజకవర్గ కన్వీనర్ కోటిపల్లి సురేష్, అడబాల అయ్యప్ప నాయుడు, తమ్మిశెట్టి బాబ్జి, వలవల నాని, గుగ్గిలపు మురళి, దాసరి శ్రీనివాస్, చెన్నా రమేష్, కోటిపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## నేడు మంత్రి నారా లోకేష్ ఉండి, కాళ్ల, భీమవరం మండలాల్లో పర్యటన

మొదటిపేజి తరువాయి

వరకు చిన అమిరం గ్రామం నుంచి పెద అమిరంలోని జువ్వలపాలెం రోడ్డుకు చేరుకుంటారు. 12.40నిల నుండి2.30–డిప్యూటీస్పీకర్ కె.రఘు రామకృష్ణంరాజు నివాసం సందర్శన, అనంతరం కార్యకర్తలతో సమావేశం. 2.30నిల నుండి 2.45వరకు జువ్వలపాలెంరోడ్డునుంచి భీమవరం లోని నరసయ్య అగ్రహారం, కుమదవల్లి రోడ్డులోని రఘుకుల టవర్స్ కు చేరుకుంటారు. 2.45 ని.ల నుండి 4గం.లకు కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసం సందర్శన. 4గం.ల నుండి 6.30 నిల వరకు రఘుకుల టవర్స్ నుంచి రోడ్డు మార్గంద్వారా ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.

# వైభవంగా పుంతలో ముసలమ్మ తల్లి రథోత్సవం

మొదటిపేజి తరువాయి

గుండుమోగుల బలుసులు, నల్లమల్లి అంజిరెడ్డి, మాకరాజు సతీష్,దారపురెడ్డి శ్రీనివాస్, కొండుపోయిన కృపావరం, హరికృష్ణ రాజు ఎంపీటీసీలు మార్లపూడి సుబ్బారావు,కే జాషువా రాజు, శేఖరు తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ మంటలు చల్లార్చేందుకు ప్రధానికి తీరిక లేదా?



ఏలూరు,మేజర్‌న్యూస్ : మణిపూర్లో శాంతిభద్రతలు వైఫల్యం చెందాయని, ఈ దాడులకు కూటమి ప్రభుత్వం, భారత ప్రధాని నరేంద్ర మోడీ బాధ్యత వహించాలని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరికె వరప్రసాద రావు పేర్కొన్నారు. మణిపూర్‌లో సంవత్స రంకు పైగా మైనారిటీలు, కుకీలకు మధ్య దాడులు జరుగుతుంటే వాటిని నిలిపివేయడం, అక్కడ సందర్శించడానికి ప్రధాని నరేంద్ర మోడీ కి తీరికే లేదని ఆయన విమర్శించారు.మణిపూర్ ను సందర్శించక పోవడం ఒక వర్గం వారిని, ఒక మతంవారికి మద్దతు ఇచ్చినట్లు అయిందని అన్నారు. అక్కడ గిరిజన క్రైస్తవులపై విపరీతంగా దాడులు చేయడమే కాకుండాలక్షమందికిపైగా చనిపోయారని,ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని, బాధ్యులపై ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదని పెరికె వరప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారుమణిపూర్ విషయంలో ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకోవాలని, అదేవిధంగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ కూడా జోక్యం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పీఎంపీలకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు





ఏలూరు,మేజర్‌న్యూస్: కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ది.పి.యం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ఏలూరు జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఆనందం సుబ్బారావు అధ్యక్షతన ఆదివారం స్థానిక విహారి రోబో రెస్టారెంట్ కాన్ఫరెన్స్ హాలు నందు ఏలూరు ,దెందులూరు, భీమడోలు, ద్వారకాతిరుమల మండలాల సభ్యులకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో స్థానిక ఎస్.వి.ఎస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ నాగ రామకృష్ణ నరం పాల్గొని మాట్లాడుతూ అత్యవసర సమయంలో ఎముకలు,నరాలకు సంబంధించి పీఎంపీలు చేయ ప్రాథమిక వైద్యం గురించి వివరించారు.అనంతరం జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీబీటీ రాజు మాట్లాడుతూ సభ్యులు ఎప్పటికప్పుడు నూతన వైద్య విధానాలపై విజ్ఞానము పొంది తమ పరిధిలోనే చికిత్సలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మల్లోజు జయరాముతో పాటు సుమారు 85 మంది సభ్యులు పాల్గొన్నారు.

# ఆదర్శ ప్రాయులు అద్దేపల్లి సత్యనారాయణమూర్తి

మొదటిపేజి తరువాయి

శ్రీనివాస్ వర్మ పాల్గొన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతమందో విద్యార్థులు ఉన్నతమైన స్థానాల్లో ఉన్నారంటే ఏఎస్ఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపనకు ఆ రోజుల్లో ఆయన సొంత ఆస్తి నమ్మి విద్యార్థుల కోసం త్యాగం చేయడం మరపురాని విషయం అన్నారు,నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూ ఆయన ఎంతమందికి స్ఫూర్తిదాయక మని ఇటువంటి వ్యక్తులు యువపురుషులుగా అభివర్ణించాల న్నారు.ఈ కార్యక్రమంలో తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి అనంతరం అనేక సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బంగారు ఉషారాణి,మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు, బిజెపి నాయకులు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నిర్వాసితులకు పరిహార పంపిణీలో అవినీతికి తావులేదు

మొదటిపేజి తరువాయి

గైడ్‌బండ్,ఇతర నిర్మాణాలు పాడయ్యాయని, ఈ పనులు ఇరవై ముప్పై ఏళ్లు వెనక్కి వెళ్ళాయని మంత్రితెలిపారు.ఒక్క పునరావాస కాలనీ నిర్మించలేదు,బిల్లు చెల్లింపులు చేయలేద న్నారు. జగన్ కుర్చీ,అధికారం కోసంపాదయాత్రలో రూ10 లక్షలు ఇస్తానని చెప్పి,అధికారంలోకి వచ్చిన తర్వాత నిర్వాసితులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దీంతో గత ఎన్నికల్లో జగన్‌కు తగిన గుణపాఠం చెప్పారన్నారు. వైసిపి పాలనలో మమ్మల్ని తెలంగాణలో కలపమని రోడ్డెక్కిన నిర్వాసితులు నేడు పరిహారం అందడంతో ఊరూరా సంబరాలు చేసుకుంటున్నారని,మళ్లీ ఇక్కడే ఉంటామని చెబుతున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు.ఇదేపనిచేసేమా ప్రభుత్వానికి గత పనికిమాలిన ప్రభుత్వానికి తేడా అన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తే నదుల అనుసంధానం సాధ్యమవుతుందనే చంద్రబాబు కలను నెరవేర్చే దిశగా ఆయన ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళు న్నామని మంత్రి రామానాయుడు చెప్పారు. పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి అటు ఉత్తరాంధ్రకు ఇటు రాయలసీమకు గోదావరి జలాలనుమళ్లించి,తాగు,సాగునీరుగా అందిస్తామ న్నారు. నాటి ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును విధ్వంసానికిగురి చేస్తే నేటి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పునర్నిర్మాణం చేసిందన్నారు.జగన్ విధ్వంసంతో గాడి తప్పిన వ్యవస్థలన్నింటినీ ముఖ్యమంత్రి చంద్రబాబు చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు.

## నిర్వాసితులకు పాత ప్యాకేజి పరిహారంగా ఇవ్వడంపై సిపిఎం తీవ్ర అభ్యంతరం

మొదటిపేజి తరువాయి

తెలుగుదేశం ప్రభుత్వం రూ.6.86 లక్షలుగా ప్యాకేజిని ప్రకటించిందని ఆయన తెలిపారు. 2022లో సిపిఎం,ప్రజల ఆందోళనతో జగన్ ప్రభుత్వం ప్యాకేజీని రూ.10 లక్షలకు పెంచిందన్నారు. కానీ గత, ప్రస్తుత ప్రభుత్వాలు పెంచిన దాన్ని అమలు చేయకుండా అన్యాయం చేశాయని విమర్శించారు. అలాగే 41.75 మీటర్ల వద్ద అశాస్త్రీయంగా నిర్ణయించిన కాంటూరు లెక్కల ప్రకారం కొద్ది గ్రామాలకే పరిహారం ఇవ్వడాన్ని కూడా సిపిఎం తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. 2021–22 వరదల ప్రాతిపదికగా కాంటూరు లెక్కలను తాజాగా లెక్కలు వేసి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి 2013 భూసేకరణ చట్టం, ఆదివాసీ హక్కులచట్టాల ప్రకారం పెరిగిన ధరలకు అనుగుణంగా పరిహారం చెల్లించడంతో పాటు పునరావాసం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. రాజు, కె.శ్రీనివాస్, పి రామకృష్ణ తదితరులు పాల్గొని మాట్లాడారు.

## హైందవ శంఖారావానికి భారీగా తరలిన హిందువులు

మొదటిపేజి తరువాయి

శంఖారావంకు హిందువులు నుండి మంచి స్పందన వచ్చింది అన్నారు.హైందవ శంఖారావంకు జిల్లా నుండి స్వచ్ఛందంగా వస్తామని 25వేలమందికి పైగాపేర్లు నమోదు చేసుకోవడంతో పాటు విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో 500 బస్సులు ఏర్పాటు చేయటం జరిగిందని,800 కార్లు,1200 మోటర్ బైక్‌లపై హైందవ శంఖారావానికి వస్తున్నారని గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు.

# టిడిపి నేత గంగాధర్ మృతికి ఎమ్మెల్యే మద్దిపాటి నివాళులు





ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్: మారంపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు పోలిన గంగాధర్ తీవ్ర అస్వస్థతకు గురై స్వర్గస్తులవడంతో ఆయన పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు. గంగాధర్ రావు మృతి పార్టీకి తీరంలోలని ఆత్మీయ మిత్రుని కోల్పోయానని అన్నారు. అనంతరం ఆయన పార్దీవి దేహానికి పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు,భీమడోలు సొసైటీ మాజీ అధ్యక్షులు గన్ని నాగ గోపాలరావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు,లంక సత్యనారాయణ,నల్లజర్ల మండల పార్టీ అధ్యక్షులు తాతిన సత్యనారాయణ,మాజీ జడ్పిటిసి సభ్యులు దేవరపల్లి వీరాస్వామి చౌదరి,మండల పార్టీ నాయకులు పోలిన శ్రీను, గ్రామ కమిటీ అధ్యక్షులు నాదెళ్ల సురేంద్రనాథ్ చౌదరి, నాదెళ్ళ వేణు, గ్రామ సర్పంచ్ పాతూరి విజయ రాధ గాంధీ,రేగంటి రాంబాబు, మొగతడకల ఓం ప్రకాష్, ఇమ్మడి రత్నజి, యేపూరి దాలయ్య, మట్టపర్తి రూపేష్ కుమార్,యేపూరి కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసుదేవ స్వామి దేవస్థానంలో అభిషేకాలు, లక్ష తులసీ దళార్చన పూజలు



ఏలూరు,మేజర్ న్యూస్: పవిత్రమైన ధనుర్మాసం నెల పురస్కరించుకొని స్థానిక పవర్ పేట లో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వాసుదేవ స్వామి దేవస్థానంలో నగరపాలక సంస్థ మేయర్ షేక్ నూర్జహాన్-ఎస్ఎంఆర్ పెదబాబు దంపతులచే, అర్చ కులు విజయ్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు స్వామివారికి విశేష అభిషేక కార్యక్రమాలు నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ ఉదయం స్వామివారికి విశేషభిషేకం నిర్వహిం చామన్నారు. సాయంత్రం 4 గంటల నుండి లక్ష తులసీదళార్చన 6 గంటల నుండి సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించామన్నారు. స్వామివారు నగర ప్రజలందరినీ సుఖశాంతులతో ఉండాలని దీవించాలని కోరుతున్నాం అన్నారు. వెంకటేశ్వర స్వామివారికి ధనుర్మాసం ఎంతో ప్రీతికరమైన రోజులన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ధనుర్మాసం నెలలో స్వామివారికి విశేషా అభిషేక కార్యక్రమాలు లక్షతులసీదళార్చన కార్యక్రమాలు,అనంతరం సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందేరన్నారు.

## తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం డైరీ ఆవిష్కరణ



ఏలూరు,మేజర్ న్యూస్ : ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణ (చంటి) ఆదివారం తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం డైరీని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా తెలుగునాడు అధ్యక్షులు నందిగం. శర్వాణి,ఉపాధ్యక్షులు రమణ కుమారి గౌరవాధ్యక్షులు నెర్సు రాంబాబు,ఈస్ట్ గోదావరి జిల్లా అధ్యక్షులు పేరాబత్తుని సురేష్,సీనియర్ నాయకులు చక్కా కొండలరావు, కె.రామమూర్తి, జి.కృష్ణ, డి. శ్రీనివాస్,ఎన్.శివశంకర్, శివశంకర్ రాజు, పార్టీ నాయకులు చిరంజీవి రావు, పోతురాజు, బెల్లంకొండ కిషోర్ తదితరులు పాల్గొన్నారు. ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో ఖాళీగా ఉన్న బిజిటిఓ, మాకా హై స్కూల్స్‌లో ఖాళీగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్ట్ లకు ఆర్జెడి కాకినాడ నాగమణి తో మాట్లాడి వెంటనే పదోన్నతులు ఇప్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## హైందవ శంఖారావంకు తరలిన ద్వారకాతిరుమల గ్రామస్తులు



ద్వారకా తిరుమల,మేజర్ న్యూస్: కృష్ణా జిల్లా కేసరపల్లి వద్ద ఆదివారం జరగనున్న హైందవ శంఖారావం సభకు మొగతడకల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో హిందూ భక్తులు 50మంది బయలుదేరి వెళ్లారు. ఎమ్మెస్సార్ ట్రస్ట్ చైర్మన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ 5వేల సంవత్సరాల క్రితం నుంచి హైందవ మతం ఉందని ఈ మధ్యకాలంలో హిందువులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని అన్యమతస్తులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని తప్పుడు ప్రచారాన్ని ఖండించాలన్నారు.

# ఆర్‌బిఐ ప్రకారం ప్రతి కౌలు రైతుకు రూ.2 లక్షలు రుణం ఇవ్వాలి

– రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్



ఏలూరు,మేజర్ న్యూస్: రిజర్వ్ బ్యాంక్ ఆదేశాల ప్రకారం కౌలు రైతులకు రబీ పంట రుణాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పవర్ పేట అన్నే భవనంలో కౌలు రైతులకు పంట రుణాల సమస్యలపై ఆయన మాట్లాడారు. బ్యాంకర్లు అనేక నిబంధనలు పెట్టి కౌలు రైతులకు పంట రుణాలు ఇవ్వడం లేదని చెప్పారు. వ్యవసాయదారులకు ఎటువంటి హామీ లేకుండా పంట రుణాల పరిమితిని రూ.లక్ష 60 వేల నుండి రూ.2 లక్షల వరకు పెంచిందని చెప్పారు. రిజర్వ్ బ్యాంకు ఆదేశాల ప్రకారం ప్రతి కౌలు రైతుకు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ కు అనుగుణంగా రూ.2 లక్షల వరకు పంట రుణాలు ఇవ్వాలని కోరారు.
భూ యజమాని పంట రుణం పొందారనే పేరుతో కౌలు రైతుకు మొండి చేయి చూపడం తగదన్నారు. పంట సాగుదారు హక్కు పత్రాలు పొందిన ప్రతి కౌలు రైతుకు పంటలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల కమిటీలో కౌలు రైతుల పంట రుణాలకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయిస్తూ ఆదేశాలిస్తున్న ఆచరణలో అమలు కావడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కౌలు రైతుల రుణాలు కోసం బ్యాంకుల ముందు ఆందోళనకు సిద్ధం కావాలని కోరారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా కో కన్వీనర్ వెజ్జు శ్రీ రామ చంద్రమూర్తి పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ సిబ్బందికి ఇంక్రిమెంట్ ఇవ్వాలి





పెంటపాడు/విజయవాడ,మేజర్‌న్యూస్ : కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత, సీనియారిటీ ప్రాతిపదికన ఇంక్రిమెంట్ ఇవ్వాలనే నినాదంతో జేపీసీ సమావేశం ఆదివారం విజయవాడ రెవిన్యూ భవనంలో ఏర్పాటుచేశారు. రాష్ట్ర కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ సమావేశానికి జేపీసీ రాష్ట్ర చైర్మన్ కె.సుమన్ అధ్యక్షత వహించారు. రాష్ట్ర జేపీసీ పిలుపుమేరకు పశ్చిమగోదావరి జిల్లా నుండి జేపీసీ చైర్మన్ మద్దాల సుబ్బారావు, వైస్ చైర్మన్ (పశు సంవర్ధకశాఖ) గొంగళ్ళమూడి ప్రసాద్, కార్యదర్శి ప్రధాన కార్యదర్శిలు, పెంటపాడు మండలం నుండి జేపీసీ నాయకులు పాల్గొన్నారు.

## 10వ రోజుకు టెన్నిస్ బాల్, మెగా క్రికెట్ టోర్నమెంట్





తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: గొర్రెల లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ అధ్యక్షతన జరుగుతున్న టెన్నిస్ బాల్ మెగా క్రికెట్ టోర్నమెంట్ 10వ రోజు చేరుకుంది. కాంగ్రెస్ పార్టీ తాడేపల్లిగూడెం ఇంచార్జి మార్నీడి బాబ్జి, టీడీపీ జిల్లా ఉప అధ్యక్షుడు కృష్ణ మోహన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువకులను ప్రోత్సహిస్తూ వారికి అభినందనలు తెలియజేశారు. 3వ రౌండ్ లోలీగ్ మ్యాచ్‌లు జరుగుతున్నాయి. జనవరి 7,8 తేదీలలో క్వార్టర్,సెమీ ఫైనల్ జరుగుతాయనీ నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల ముఖ్య నాయకులు,టోర్నమెంట్ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బ్రెయిలీ లిపితో ఉన్నత స్థాయిలో అంధులు-ఎంఈఓ కె నరేష్ కుమార్



ముదినేపల్లి,మేజర్ న్యూస్ : బ్రెయిలీ లిపితో చదువుకుని అంధులు ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నారని ఎంఈఓ కే నరేష్ కుమార్ అన్నారు. ముదినేపల్లి భవిత కేంద్రంలో లూయిత బ్రెయిలీ జన్మదినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంధులు అయినప్పటికీ కృషి , పట్టుదలతో కలెక్టర్ సహా ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం మన కరెన్సీ నోట్లకు ఓవైపున దివ్యాంగులు అర్థం చేసుకునేలా ప్రత్యేక లైన్ల నిచ్చిందన్నారు. అంధులు ప్రభుత్వం,దాతల ప్రోత్సాహంతో ఇంకా విజయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎం వై విజయకుమార్ , భవిత కేంద్రం సిబ్బంది బి నీలిమ , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఆటో ఓనర్ల ,వర్కర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం



భీమడోలు, మేజర్ న్యూస్ : భీమడోలులోని శ్రీ వెంకటేశ్వర ఆటో ఓనర్ల, వర్కర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సీరా సాంబశివరావు, ఉపాధ్యక్షు లుగా ముప్పిడి సతీష్, కార్యదర్శిగా రాచేటి యోహాన్,సహాయ కార్యదర్శిగా కూరపాటి సర్వేశ్వరరావు, కోశాధికారిగా దొగ్గ అశోక్ కుమార్ ఎన్నికయ్యారు. సభ్యులుగా రైల్వే స్టేషన్ పాయింట్ పోలీస్ పోలీస్ సుబ్రహ్మణ్యం, లోకల్ పాయింట్ చిలక ఇస్రాయేలు, ద్వారకాతిరుమల పాయింట్ గునుపూడి దిలీప్ కుమార్, నల్లజర్ల పాయింట్ చిన్నం సుబ్బారావు,రైల్వే గేట్ పాయింట్ దొడ్డిఘర్ల సురేష్ నియమితులయ్యారు.

# వాకింగ్,యోగ,ఎక్సర్సైజులు చేసేవారు శక్తివంతంగా ఉంటారు





**– నగర పాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** వాకర్స్ ఇంటర్నేషనల్–2025 ఏఎస్ఆర్ స్టేడియం మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారమ హెూత్సవం ఆదివారం ఉదయం వైఎస్ఆర్ స్టేడియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగరపాలక సంస్థ కో–ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు హాజరై మాట్లాడారు. ప్రతినిత్యం వాకింగ్ ఆరోగ్యానికి ఎంతో మంచిది అన్నారు. వాకింగ్ వలన కొన్ని రకాల వ్యాధులు దరిచేరవు అన్నారు. వాకింగ్, యోగా, ఎక్సర్సైజులు చేసేవారు ఎంతో ఆరోగ్యంగా,ఆనందంగా,ప్రతినిత్యం ఉత్సాహంగా ఉంటారన్నారు,వారి ఆలోచనలు కూడా చాలాచురుకుగా పని చేస్తాయి అన్నారు. ఈసందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు అల్లూరి సీతారామరాజు స్టేడియంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటు చేయడానికి సహకరించాలని ఎస్ ఎం ఆర్ పెదబాబును కోరారు. శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య,జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి,స్పోర్ట్స్ అథారిటీ వారిని సంప్రదించి అల్లూరి సీతారామరాజు విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ కార్పొరేషన్ తరఫున తమ వంతు సహకారం అందిస్తామని ఎస్ఎంఆర్ పెదబాబు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సన్మానిస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షులుగా పత్తిపాటి నాగ విగ్నేశ్వర రావు కార్యదర్శిగా విశ్వనాథ మాధవరావు కోశాధికారి కొమ్మా నాగరాజు ఇతర సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ప్రకటించారు. అదేవిధంగా మహిళా కార్యవర్గం అధ్యక్షులు తానికొండ మేరీ మాణిక్యమ్మ,కార్యదర్శి మోచర్ల రామసత్యవతి, కోశాధికారి సముద్రాల పద్మావతి, ఉపాధ్యక్షులుగా కనకవలస పద్మ ఇతర కార్యవర్గ సభ్యులను ప్రకటించారు,అలాగే అడ్వైజరీ కమిటీ కార్యనిర్వాహక డైరెక్టర్లను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 201డిస్ట్రిక్ట్ గవర్నర్ గుంటూరు రామరాజు కార్యవర్గం చే ప్రమాణస్వీకారం చేశారు.గౌరవ అధ్యక్షులు ఎస్ఎం అక్బర్ జగదీషన్, జంపా సూర్యనారాయణ,కార్పొరేటర్ జిన్నూరు నరసింహారావు,ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# కోడిపందాలకు సిద్ధం - అనుమతుల కోసం ఎదురు చూపులు



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** మండలంలో కోడిపందాలకు పావులు కదుపుతున్నారు. పలు చోట్ల ఇప్పటికే పందాల బరులను సిద్ధం చేస్తున్నారు. ప్రతి సంవత్సరం కోడిపందాల నిర్వహణపై ప్రభుత్వం దోబుచులాటలు ఆడుతూ ఆఖరి సమయంలో అనుమతులు ఇస్తున్నారు. ఈసారి ఆలా కాకుండా ప్రభుత్వం ముందుగానే అనుమతులు ఇస్తాయని ఊహగనాలు వినిపిస్తున్నాయి. దింతో ఈసారి కోడిపందాలు రసవత్తరంగా జరుగుతాయని తెలుగు తమ్ముళ్లు సంబరపడుతున్నారు. కొన్నిచోట్లా కోళ్ల పరిశ్రమను తలపించేలా కోళ్ల పెంపకాలు జరుగుతున్నాయి. మండలంలో ఇరగవరం, కొత్తపాడు, గోటేరు, కంతేరు, ఐనపర్రు, రేలంగి, వేల్పూరు, పొదలాడ, జిల్లాంచెర్వు, ఐతంపూడి, తూర్పు విప్పర్రు తదితర గ్రామాల్లో పందెం బరులు ఏర్పాటులో నిర్వహుకులు జోరుగా పనులు చేయిస్తున్నారు. ఇప్పటివరకు రేలంగి మినహా మరియే గ్రామంనుండి పోలీసులను అనుమతులు కొరకపోవడంతో ఉన్నతస్తాయి అనుమతులు కోసం వేచించుస్తున్నారనే వాదనలు వినిపిస్తున్నాయి. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా మండల తాహిసీల్దార్,మండల మేజిస్ట్రేట్ పోలీస్ రికార్డులో ఉన్నవారిని బైండొవర్ చేస్తున్నారు. ఏదేమైన ఈ సంక్రాతి గత సంవత్సరం కంటే ఊహించని విధంగా ఉంటుందని అంటున్నారు. దింతో కోట్లలో డబ్బు చేతులు మారతాయని అంచనాలు ఉన్నాయి కోడి పందాలు, పేకాట గుండాటలకు అనుమతులు ఇస్తారన్నది బరుల నిర్వాహకుల ఆశావాదం. మరి ఏమి జారుగుతుందో వేచిచూడాలి.

# దివంగత ఎమ్మెల్సీ సాబ్జీకి నివాళులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎమ్మెల్సీ షేక్ సబ్జి 59 జయంతి సంధర్భంగా ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ బోర్డు జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఆధ్వర్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో ఆదివారం వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ చిరకాల మిత్రులు, మా శ్రేయోభిలాషులు సాబ్జీ మన మధ్యన లేక పోయినప్పటికీ వారిని స్మరిస్తూ వారి జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తున్నామన్నారు. వారి ఆశయాలు చాలా విలువైనవి. సమాజంలో ఉన్న అనేక రకాల సమస్యల పైన వారు నిరంతరం పోరాడి,ఎమ్మెల్సీగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది సమాజానికి ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు. గత సంవత్సరం ప్రమాదవశాత్తు అనుకోని ప్రమాదంలో ఆయన మరణించడం జరిగింది. ఆ ప్రమాదానికి కుటుంబ సభ్యులు సైతం ఎన్నో రకాల అనుమానాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ అప్పటి అధికార ప్రభుత్వం ఎవరు పట్టించుకున్న పాపాన లేరన్నారు.. వారు చేసిన సర్వీసులు వెలకట్టలేనివి.. టీచర్‌గా, ఎమ్మెల్సీగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన మిత్రులు పెద్దలు శ్రేయోభిలాషులు షేక్ సాబ్జీకి ఏలూరు జనసేన పార్టీ నుండి, 59వ జన్మదిన సందర్భంగా నివాళులు అర్పిస్తున్నాం అన్నారు.

వారి సోదరులు జనసేన నాయకులు షేక్ ఫరీద్ ఖాసీం కూడా వారి అన్నగారి జాడల్లోనే నడుస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి జనసేన పార్టీలో చేరారని, భవిష్యత్తులో జనసేన పార్టీలో వారికి కూడా మంచి ఉన్నతమైన స్థానం కల్పిస్తామని తెలిపారు. దివంగత ఎమ్మెల్యే షేక్ సాబ్జీ చేసిన సేవా కార్యక్రమాలు ఇకపైన కొనసాగిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సాబ్జీ సోదరులు షేక్ ఫరీద్ ఖాసీం, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ఉపాధ్యక్షులు సుందరనీడి దుర్గా ప్రసాద్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్,వివిధ హెూదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## హైందవ శంఖారానికి 72 బస్సులు

**– జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన బిజెపి నేత ఈతకోట తాతాజీ**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో విజయవాడ లో జరుగుతున్న హైందవ శంఖారావం కార్యక్రమానికి బయలుదేరిన తాడేపల్లిగూడెం హిందూ సంఘాలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. హైందవ శంఖారావం ఇంచార్జి బొగిరెడ్డి అధిలక్మి ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నుంచి 72 బస్సుల్లో తరలి వెళ్ళిన హిందూ సంఘాలు. బస్సులను జండాఊపి ప్రారంభించిన తాడేపల్లిగూడెం బిజెపి ఇంచార్జ్ ఈత కోట తాతాజీ. హిందువుల ఐక్యతకు పాటుపడవలసిన అవసరం ఉందని అందుకే ఈ హైందవ శంఖారావం కు ప్రతి హిందువు తరలి రావాలని పలువురు నాయకులు పిలుపునిచ్చారు. రానున్న కాలంలో సైతం భారతదేశం హిందూ దేశం గానే చూడాలని కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి రావాలని పలువురు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ,నరిశే సొమేశ్వరరావు, బాలకృష్ణ, కోట రాంబాబు హిందూ సంఘాల ముఖ్య నాయకులు

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి తానేటి వనిత



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలో దొరసానిపాడు గ్రామంలో రాష్ట్ర మాజీ హెూం మంత్రి వర్యులు గోపాలపురం నియోజకవర్గం ఇంచార్జీ తానేటి వనితమ్మ దొరసానిపాడులో మండల మాజీ జడ్పిటిసి బుసనబోయిన సత్యనారాయణ తండ్రి బుసనబోయిన దండియ్య బుధవారం స్వర్గాస్తులయ్యారు. విషయాన్ని తెలుసుకున్న ఆమె ఆదివారం ఉదయం దండియ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళిఅర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్టిఐ విభాగం ఉపాధ్యక్షుడిగా గుడివాడ గణేష్



మండవల్లి,మేజర్‌న్యూస్: రాష్ట్ర ఆర్‌టిఐ ఉపాధ్యక్షుడిగా గుడివాడ విజయ్ గణేష్ కుమార్ ను నియమిస్తూ నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షులు అందజేశారు. ఆదివారం గుంటూరులో జరిగిన ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార మహెూత్సవ సందర్భంగా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు మధిరె రంగసాయిరెడ్డి అధ్యక్షతన రాష్ట్రంలోని 8విభాగాల్లో రాష్ట్ర అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా ఆర్‌టిఐ విభాగానికి సంబంధించి గుడివాడ గణేష్ ను నియమిస్తూ నియామక పత్రాలను ఆయన అందజేశారు. అలాగే ఆయా శాఖలకు సంబంధించి కార్యవర్గ సభ్యులను నియమించి పత్రాలను అందజేశారు. వీరి పదవి కాలం రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని ఆయన ధ్రువీకరించారు. ప్రజా సంకల్ప వేదిక ఆర్గనైజేషన్ 205/2021న రిజిస్ట్రేషన్ కాబడిందని, అలాగే నీతి ఆయోగ్‌లో నమోదు కాబడిందని తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ప్రజాసంకల్ప వేదిక అందులోని విభాగాలు ఆయా ప్రాంతాలలో పనిచేస్తాయని సూచించారు. అనంతరం కార్యవర్గ కమిటీ సభ్యులకు, నియోజకవర్గ సభ్యులకు నియామక ఉత్తర్వులను ఆయన సభాముఖంగా అందజేశారు. రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పేద విద్యార్థులకు ట్రేస్ సంస్థ చే నిత్యవసరాలు పంపిణీ



ఏలూరు,మేజర్‌న్యూస్ : ట్రస్ట్ ఫర్ రూరల్ అడల్ట్ అండ్ చైల్డ్ ఎంపవర్మెంట్ (ట్రేస్) సేవా సంస్థ ఆధ్వర్యంలో 150 మంది పేద విద్యార్థులకు బియ్యం, వంటనూనె, ఇతర నిత్యావసర వస్తువులను సంస్థ డైరెక్టర్ దిడ్ల ఆంజిలో ఆదివారం పంపిణీచేశారు. స్థానిక విద్యానగర్ లోని సంస్థ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థల్లో చదువుతున్న పేద విద్యార్థులు,వారి తల్లిదండ్రులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. అందులో లింగపాలెం మండలం బోగోలు గ్రామానికి చెందిన నత్త రాజేష్ కుమారుడు ,10 సంవత్సరాల వయస్సు గల నత్తా రూపన్ పాల్ అనే విద్యార్థి లుకేమియా అనే బ్లడ్ క్యాన్సర్ వ్యాధితో తమిళనాడు రాష్ట్రంలో అడయార్ లో చికిత్స పొందుతున్నందు వల్ల వారు అక్కడికి వెళ్లడానికి ప్రయాణ ఖర్చులు ట్రేస్ సంస్థ ద్వారా సమకూరుస్తున్నట్లు డైరెక్టర్ తెలిపారు. 2004వ సంవత్సరం నుండి ప్రతి ఏటా పేద విద్యార్థులకు నిత్యావసర సరుకులు, నోట్ పుస్తకాలు, పెన్నులు పెన్సిళ్లు ఇతర సామాగ్రి సమకూరుస్తున్నట్లు డైరెక్టర్ ఆంజిలో వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దిడ్ల స్వర్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో యువతి మృతి






**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్:** మండలం లోని లక్ష్మణేశ్వరం పంచాయతీ ప్రగతి నగర్ కు చెందిన యువతి అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఒక వ్యక్తి ప్రేమించి మోసం చేశాడని బంధువులు, కుటుంబ సభ్యులు, సిపిఎం పార్టీ నాయకులు ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర నిరసన తెలుపుతున్న వారితో మాట్లాడి శాంతింప చేశారు. కుటుంబ సభ్యులకు న్యాయం జరిగేలాగా ప్రయత్నిస్తానని నాయకర్ అన్నారు. యువతి మరణానికి గల కారణాలను తెలుసుకుంటానని ఆయన బంధువులకు హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమించారు.

ఇదిలా ఉండగా తన కుమార్తెను చిన్ననాటి నుండి ప్రేమించి చరణ్ అనే యువకుడు మోసం చేశాడని, అందుకే కుమార్తె మృతి చెందినట్లు తండ్రి ఆరోపించారు. తమ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రేమించి మోసం చేసిన వ్యక్తిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# యలమంచిలి మండలంలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం



యలమంచిలి, మేజర్‌న్యూస్ : మండలంలో బాడవ,ఏనుగువాని లంక, కలగంపూడి, చించినాడ, కాజతూర్పు,కాజపడమర,కొంతేరు గ్రామాల్లో రూ.1 కోటి 75 లక్షలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజలు,శిలాఫలకాలాలను మంత్రి ఆవిష్కరించారు. ఏడు గ్రామాలు కార్యక్రమాలకు మంత్రి రామానాయుడు స్వయంగా మోటరు సైకిల్ నడుపుతూ ప్రజలనుపలకరించి,యోగక్షేమాలనుఅడిగి తెలుసుకుంటూ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అడుగడుగునా ప్రజలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. మంగళ హారతులను ఇచ్చి మంత్రి రామానాయుడు నుదుటన మహిళలు కుంకుమ తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో తహశీల్దారు గ్రంధి నాగవెంకట పవన్ కుమార్,యంపిడివో యన్.ప్రేమాన్విత, పంచాయతీ రాజ్ డిఇ కె.దుర్గా స్వామి నాయుడు,సి.హెచ్.వెంకట నారాయణ,సహాయక ఇంజనీరు వై.వి.ఆర్.నాగేశ్వర రావు,వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచులు రాయి వీరవెంకట దుర్గ, ఈద ప్రమీల,పొత్తూరి విష్ణు ప్రియ,దంగేటి రాజమణి,పాలంకి శ్రీనివాసరావు, గుబ్బల వేణుగోపాలస్వామి, నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు, బొప్పన హరి కిషోరు,చిట్టూరి సీతా రామాంజనేయులు,కడలి గోపాలరావు,మాత రత్నరాజు,కోడి విజయ భాస్కర్, ఉన్నమట్ల కబర్ది, బోనం చినబాబు, అరిమిల్లి రామశ్రీనివాసు, పీతల శ్రీనివాసు,టిడిపి,జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్వాక్రా సంఘాలకు శ్రీకారం చుట్టిన ఘనత చంద్రబాబుదే






**– రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం : మంత్రి డా.'నిమ్మల'**

**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రూ.6లక్షల25వేల రూపాయలు విలువగల హైస్పీడ్ కమర్షియల్ కుట్టుమిషన్లు25మందిమహిళలకు ఉచితంగా అందించి, స్వయంగా మంత్రి నిమ్మల రామానాయుడు, హై స్పీడ్ మిషన్ ద్వారా బట్టలను కుట్టి మహిళను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచంలో మన ఆంధ్రప్రదేశ్ లోనే డ్వాక్రా సంఘాలు నెలకొల్పి, మహిళలకు పెద్దపీట వేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని అన్నారు. మహిళా సాధికారిత ద్వారా మహిళలకు ఆర్థిక పరిపుష్టిని కల్పించి ప్రతి మహిళా తన కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసుకుని, సమాజంలో గౌరవంగా జీవించేలా చేసామన్నారు. గతంలో ఇంటికి ఒక మనిషి కష్టపడితే ఇల్లు గడిచేదని, ఈ రోజుల్లో ఇంట్లో ప్రతి ఒక్కరు కష్టపడితేనే కాని ఇల్లు గడవని పరిస్థితి ఉందన్నారు. హై స్పీడ్ కమర్షియల్ కుట్టుమిషనుకు 14రోజులు మహిళలకు శిక్షణ ఇచ్చుట అభినందనీయం అన్నారు. రోజువారి ఆదాయంతో పాటు హైస్పీడ్ కుట్టు మిషన్ వల్ల మరింత లాభం పొందవచ్చునని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఈ సందర్భంగా రోటరీ క్లబ్ ప్రతినిధులను మంత్రి నిమ్మల రామానాయుడు అభినందించారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు చవ్వాకుల సూర్య నరేష్ బాబు, పవన్, రావూరి సుబ్బారావు, మండేల ప్రసాదు, సభ్యులు, మహిళలు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సెయింట్ జోసెఫ్ దంత కళాశాల 18వ స్నాతకోత్సవం

**పెదవేగి,మేజర్‌న్యూస్:** సెయింట్ జోసెఫ్ దంత కళాశాల బీడీఎస్ విద్యార్థులకు,ఎండిఎస్ పట్టబద్రులకు 18వ స్నాతకోత్సవాన్ని 6వ తేదీ సోమవారం సాయంత్రం ఏలూరు పీఠాధిపతి, విశాఖపట్నం అగ్ర పీఠాధిపతి పాలనాధికారి, కళాశాల ఛైర్మన్ మోస్ట్ రెవరెండ్ బిషప్ జయ రావు, పొలిమేర అధ్యక్షతన జరుగుతుందని కళాశాల కరస్పాండెంట్,సెక్రెటరీ ఫాదర్ జి మోజెస్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి రాధికా రెడ్డి, ప్రత్యేక ఆహ్వానితులుగా తమిళ నాడు రాష్ట్రం నందు మైసూర్ ఆర్చ్ బిషప్ రెవరెండ్ డాక్టర్ జార్జ్ అంతోని స్వామి,అతిథిగా వికార్ జనరల్ ఫాదర్ పి బాల,ఛాన్సర్ బాబు జార్జి ప్రిన్సిపాల్ ఎన్ స్లీవరాజు పాల్గొంటారని తెలిపారు.

## బార్ అసోసియేషన్ సభ్యులు ప్రసాద్ బాబు మృతి



**భీమడోలు,మేజర్‌న్యూస్ :** భీమడోలు బార్ అసోసియేషన్ సభ్యులు అర్జవారి గూడెం గ్రామస్తులు ప్రముఖ న్యాయవాది గొటికల ప్రసాద్ బాబు ఆదివారం అర్ధరాత్రి ఏలూరు వైద్యశాలలో మృతి చెందారు. ఆయనకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమారులు న్యాయవాదులు. ఒక కుమారుడు ఇంజనీర్. ప్రసాద్ బాబు మృతి పట్ల భీమడోలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ఈదా వెంకటరత్నం న్యాయవాదులు కాలి నాగేశ్వర రావు కాళీ గంగరాజు పి.రాజారామ్ ఇతర న్యాయవాదులు పాస్టర్లు ఉపాధ్యాయులు స్నేహితులుసంతాపం తెలియజేశారు. వారి కుటుంబ సభ్యులు పరామర్శించారు. ఆదివారం సాయంత్రం ప్రసాద్ బాబు అంత్యక్రియలు అర్జవారిగూడెంలో జరిగాయి.

## అగ్ని ప్రమాదంలో మృతి చెందిన వృద్ధురాలి ఘటనపై కేసు నమోదు

**భీమడోలు,మేజర్‌న్యూస్ :** మండలంలోని పూల గ్రామం జంగం వీధికి చెందిన వాసరెడ్డి సత్యవతి (85 సం.లు) తన ఇంటిలో ఒక్కతే ఉంటున్నట్లు, ఆమె ఆదివారం ఉదయం తన ఇంటి వంట గదిలోకి కాస్తుండగా ప్రమాద వశాత్తూ ఆమె చీర కొంగుకు మంటలు అంటుకోవడంతో ఆమె కేకలు విన్న చుట్టుపక్కల వారు వచ్చి మంటలు ఆర్పి, ఉంగుటూరు మండలం గొల్లగూడెం గ్రామంలో ఉంటున్న వృద్ధురాలి కుమార్తె కొలా నాగలక్ష్మి కి ఫోన్ చేయగా ఆమె తన భర్తతో కలసి వచ్చి వెంటనే క్షతగాత్రురాలిని 108 అంబులెన్సులో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి చేర్చగా అక్కడ వైద్యం పొందుతూ ఆమె చనిపోయినట్లు వృద్ధురాలి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదుపై భీమడోలు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## హైందవ శంఖారావ సభకు తరలి వెళ్లిన హిందువులు

**– జీలుగుమిల్లి మండలం నుంచి 20 బస్సుల్లో తరలిన ప్రజలు**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** విజయవాడలో నిర్వహించిన హైందవ శంఖారావం సభకు జీలుగుమిల్లి మండలం నుంచి 20 బస్సుల్లో హిందూ బంధువులు తరలి వెళ్లారు. జీలుగుమిల్లి లోని జగదంబ సెంటర్ నుంచి బయలుదేరిన బస్సులలో జైశ్రీరామ్, హిందువుల ఐక్యత వర్ధిల్లాలి, భారతమాతకు జై అంటూ నినాదాలతో హిందువులు విజయవాడ సభకు చేరుకున్నారు. ఎన్నడూ లేని విధంగా హిందూ శంఖారావం నిర్వహించడంతో అధిక సంఖ్యలో హిందువులు సభకు తరలి వెళ్లారు. ప్రతి ఒక్కరికి సౌకర్యాలు నిర్వాహకులు కల్పించారు. మండలం నుంచి వేలాదిగా తరలివచ్చిన హిందూ సోదరి సోదరులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నామని విశ్వహిందూ పరిషత్ సభ్యులు పేర్కొన్నారు.